# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

# ధరణిపోతే కథ మొదటికే..

- కర్షకులపై అక్కసు వెళ్లగక్కిన రేవంత్
- కాంగ్రెస్ పాలనలో మస్తు తిప్పలు
- పట్వారీ వ్యవస్థలో పూర్తిగా ఆగమైనం
- పహాణీల రాజ్యం మాకొద్దంటున్న రైతులు
- పాత వ్యవస్థ తీసుకొస్తే భూములు గాయబ్ అంటూ ఆందోళన

## అవగాహన లేకే అడ్డగోలు మాటలు



50 ఏండ్లకు పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ రాష్ట్రంలో వ్యవసాయాన్ని ఆగమాగం చేసింద్రు. తెలంగాణలోని భూములకు సాగునీరు రాకుండా వారికి నచ్చిన ప్రాంతాలకే తీసుకెళ్లి బాగుచేసుకొని తెలంగాణలో వ్యవసాయాన్ని ఆగమాగం చేసింద్రు. మా నీళ్లు, నిధులు, నియామకాలు కావాలని ఎన్నో ఏండ్లు సీఎం కేసీఆర్ చేసిన పోరాటం ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణ లో సీఎం కేసీఆర్ వ్యవసాయానికి పెద్దపీట వేస్తు రైతులను రాజును చేసేందుకు 24 గంటల కరెంట్, రైతుబంధు, సాగునీరు అందించడంతో తెలంగాణలో వ్యవసాయాన్ని రైతులు పండుగలా చేసుకుంటున్నారు ఇది చూసిన కాంగ్రెస్, బీజేపీ నాయకులకు కళ్లు మండి 24గంటల కరెంట్ అవసరం లేదంటారు. ధరణి అవసరం లేదంటుంద్రు. సీఎం కేసీఆర్ రైతులకు సమస్యలు ఉండోద్దనే ఉద్దేశ్యంతో ధరణిని తీసుకొచ్చిండు. ధరణితో గ్రామాల్లో భూ సమస్యలు లేకుండా వ్యవసా యం చేసుకుంటున్నారు. ప్రతిపక్షాల పార్టీలతో వ్యవసాయం ఆగమాగం అవుతుం ది. కాంగ్రెసోళ్లకు వ్యవసాయం మీద అవగాహన లేక ఏదెదో మాట్లాడుతున్నారు. వారికి ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో రైతులు బుద్ధిచెప్పడం ఖాయం.

**-కృష్ణ రైతు, చిన్నంబావి**

## రైతులు ఆగమాగమే..



ధరణి వ్యవస్థను రద్దుచేస్తే రైతులు ఆగమవు తారు. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల రైతులకు ఎ లాంటి నష్టం జరగడం లేదు. అంతా మంచే జరుగుతుంది. తాసీల్దార్ కార్యాలయాల్లో నిమిషాల్లో పనులు జరుగు తున్నాయి. భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ముందుగా మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలి. స్లాట్ బుక్ అయిన రోజున తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తే దళారు లు లేకుండా నిమిషాల్లో రిజిస్ట్రేష న్ పూర్తవుతుంది. పట్టాదారు పాసుబుక్ వారం రోజుల్లో పోస్టులో ద్వారా నేరుగా ఇంటికే చేరుతుంది. రైతులకు ధరణి వల్ల మంచి జరుగుతుంటే, మరి ఎందుకు కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలోకి వస్తే ధరణిని రద్దు చేస్తామంటున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఇది మంచి పద్ధతి కాదు. కేసీఆర్ రైతును రాజును చేయాలని చూస్తుంటే, కాంగ్రెస్ నాయకులు రైతును బికారి చేయాలని చూస్తున్నారు. ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుతోనే కాగ్రెస్ నాయకులకు రైతులు బుద్ధి చెబుతారు. వాళ్లకు డిపాజిట్లు కూడా రాకుండా చేస్తాం. కబడ్దార్ కాంగ్రెస్ నాయకులారా రైతుల జోలికి వస్తే మిమ్మల్ని భూస్థాపితం చేస్తాం.

**-రాజు యాదవ్, రైతు, నెలివిడి, మదనాపురం మండలం,**

## భయం పోయింది..



రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ ను తీసుకురావడంతో భయం పోయిం ది. ధరణి కన్నా ముందు దళారులదే పై చెయ్యి ఉండే. వీఆర్వో వ్యవస్థ ఉన్నప్పుడు ఒకరి భూమి మరొకరిపై ఉండేది. దీనివల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. కానీ ఇప్పుడు ధరణి రావడంతో రైతు భూమికి సెక్యూరిటీ పెరిగింది. రైతు వేలిముద్ర పెడితే తప్పా.. ఆ భూమి వేరొకరి పేరుమీదికి మారదు. రిజిస్ట్రేషన్, వారసులకు భూ మార్పిడి లాంటివి చాలా సులువుగా అవుతున్నాయి. గతంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ కార్యాలయం చుట్టూ తిరిగేవాళ్లం. రిజిస్ట్రేషన్ కార్యాలయం నుంచి తాసీల్దార్ కార్యాలయానికి వచ్చి పత్రాలు అందజేసిన తర్వాత చాలా రోజుల తర్వాత పట్టాపాస్ బుక్ వచ్చేది. కానీ ఆ సమస్యలు ఇప్పుడు లేకుండా నిమిషాల వ్యవధిలోని పనులు జరుగుతున్నాయి. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ వెంటనే జరిగిపోవడంతో ఈ– పాసుబుక్‌ను గంట వ్యవధిలో అందజేస్తున్నారు. వారం, పది రోజుల్లో నేరుగా ఇంటికే పట్టాదారు పాసుబుక్ పోస్టు ద్వారా వస్తుంది.

**-తెలుగు రాజు రైతు, చిన్నంబావి**

## రైతులకు ఇబ్బందులు తొలగిపోయాయి



రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చి గ్రామాల్లో ఉన్న భూ సమస్యల నుంచి విముక్తి కల్పించింది. గతంలో గ్రామాల్లో అనేక భూ స మస్యలు ఉండేవి. ఒకరి భూమి మరొకరి పేరు మీద ఉండడం, దౌర్జన్యాలు చేసి భూములను లాక్కోవడం లాంటివి ఎక్కువగా ఉండేవి. కానీ సీఎం కేసీఆర్ గ్రామాల్లోని రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం ధరణిని తీసుకొచ్చి సమ స్యలు తొలగించారు. ఒక భూమిని కుటుంబ సభ్యులు పేర్ల మీద మార్పిడి చేసుకోవాలన్నా, అమ్ముకోవాలన్నా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌ల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులు అరిగిపోయేవి. అయిన అక్కడ కూడా దళారులదే పెత్తనం. కానీ సీఎం కేసీఆర్ ధరణిని తీసుకురావడంతో తాసీల్దార్ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్, భూమి మార్పిడి నిమిషాల వ్యవధిలోనే జరిగిపోతుంది. ధరణి వల్ల లాభాలు తప్పా నష్టాలు లేవు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలోకి వస్తే ధరణిని తీసివేస్తామని చెప్పడం విడ్డూరం. ధరణిని ఎత్తివేసి వీఆర్వో వ్యవస్థ వస్తే మళ్లీ భూ సమస్యలు తలెత్తుతాయి. అందుకు ధరణి ఉండాలి సీఎం కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి. కాంగ్రెస్ నాయకులకు డిపాజిట్లు కూడా రావు. బీఆర్ఎస్ పార్టీతోనే సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యం. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించుకుంటాం.

**-బాలప్ప రైతు, దొడగుంటపల్లి, పెద్దమందడి మండలం**

## రైతుల కష్టాలు మళ్లీ మొదలైనట్లే ..



తెలంగాణ ప్రభుత్వం పట్వారీ వ్యవస్థ రద్దు చేసి ధరణి పోర్టల్ తీసుకురావడం వలన రైతులు సంతో షంగా ఉన్నారు. రైతులు సంతోషంగా ఉంటే చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు తా ము అధికారంలోకి వస్తే ధరణి తీసేసి పాత పద్ధతి తీసు కొస్తా మనడం ఎంత వరకు సమం జసం. ధరణి వలన రైతులకు చాలా ఉపయో గకరంగా ఉంది. ధరణి రావడంతో భూమి య జమానికి తెల్వకుండా పట్టా మార్పిడి జరగదు. గతంలో పట్వారీలు ఇష్టారా జ్యంగా వ్యవహ రిస్తూ ఒకరి భూమిని మరొకరికి రికార్డుల్లోకి ఎక్కించి మార్పిడి చేసేవాళ్లు. ఇప్పుడా పరిస్థితి లేదు రైతు స్వయంగా తాసీల్దార్ కార్యాల యానికి వెళ్లి వెలిముద్ర వేస్తే తప్పా మార్పిడి జరగదు. తాసీల్దార్ కార్యాలయంలో దళారుల దందా మాయమైపోయింది. రిజిస్ట్రేషన్ అయిన రోజే ఈ–పాసుబుక్‌తోపాటు భూమి ఆన్‌లైన్‌లోకి ఎక్కుతుంది. తెలంగాణ ప్రభుత్వం అద్భుతంగా భూ–ప్రక్షాళన కార్యక్రమం చేసి రైతులకు న్యాయం చేసింది. దీని వలన రైతులకు ఎంతో మేలు జరిగింది. బ్యాంకుల్లో రుణాలు, రైతు రుణమాఫీ, రైతు బంధు, రైతుబీమా వంటి పథకాలు అందడంతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. ఇలాంటి వాటిని తీసేసి రైతులను మళ్లీ కష్టాల్లోకి నెట్టేస్తామంటే చూస్తు ఊరుకోం. రైతులం తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులను భూస్థాపితం చేస్తాం. రైతులకు అండగా నిలుస్తున్న బీఆర్ఎస్ సర్కారుకే మా మద్దతు.

**-చీర్ల శ్రీనివాసులు, రైతు, దంతనూరు, మదనాపురం మండలం**

## భూములకు రక్షణ పెరిగింది

ధరణి పోర్టల్ వల్ల ఎవరికీ నష్టం జరగలేదు. ధర ణి రావడంతోనే భూములకు రక్షణ ఏర్పడింది. గతంలో పట్వారీల ఆధీనంలో ఉన్నప్పుడు ఒకరి భూమి మరొకరి పేర్లమీద ఉండేది. అలాంటి సమస్యలు లేకుండా ధరణిని తీసుకురావడం వల్ల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. ఒకరి భూమి ఒకరిపై లేకుండా ఎవరి పొలం వారి పేరుమీదనే ఉండి భూ యజమాని వెళ్లి వెలిముద్ర పెడితే తప్పా రిజిస్ట్రేషన్లు కావు. ఈ పోర్టల్‌తో ఆన్‌లైన్‌లో భూమి భద్రంగా ఉంటది. అలాంటిది కాంగ్రెసోళ్లు ధరణి ని బంగాళాఖాతంలో కలిపేస్తామనడం, రద్దుచే స్తామనడం సరికాదు. రైతులకు మంచి చేయక పోయినా ఫర్వాలేదు కానీ మంచి చేసే ధరణిని తీసేస్తాననడం మంచిదికాదు. మళ్లీ దళారుల రాజ్యం తీసుకొచ్చేందుకే ధరణిని తీసేస్తామంటున్నారు. కౌలుదారు కాలం పెడతామంటున్నారు. ధరణిని తీసేస్తే భూమి సమస్యలు పెరిగి ఊర్లల్ల పంచాయితీలు ఎక్కువైతాయి. ధరణి చాలా బాగుంది.


**-భగవంత్‌రెడ్డి రైతు, దొడగుంటపల్లి, పెద్దమందడి**



## రైతుబంధు ఎలా వస్తుంది

కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి తీసివేస్తామంటున్నారు. అలా అయితే రైతుబంధు, రైతుఖాతాలో ఎలా జమ అవుతాయి. అవకతవకలు జరగడానికి ధరణి తీసి వేయాలని కాంగ్రెస్ నాయకులు కుట్రలు పన్నుతున్నారు. ఇది రైతుల పాలిట శాపంగా మారుతుంది. పట్వారీ వ్యవస్థను తీసుకరావడానికి కాంగ్రెస్ కుట్రలు పన్నుతున్నది. ధరణి ద్వారా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా పోయింది. ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని మరుసటి రోజు తాసీల్దార్ కార్యాలయానికి వెళ్తే ఆరగంటలో భూమి రిజిస్ట్రేషన్ అవుతుంది. వెంటనే మ్యుటేషన్ పూర్తయి ఈ–పాసుబుక్ అందజేస్తారు. పట్టాదారు పాస్ పుస్తకం వారం, పదిరోజుల్లో నేరుగా ఇంటికే పోస్టు ద్వారా వస్తుంది. దళారి వ్యవస్థను రూపుమాపేందుకు సీఎం కేసీఆర్ ధరణి పోర్టల్‌ను రూపకల్పన చేశారు. ధరణి ద్వారా తమ భూమి ఎంత ఉందో ఖచ్చితంగా ఖాతాలో ఉంటుంది. దీనిని తీసివేయాలన్న కాంగ్రెస్ నాయకుల ఆలోచనను తెలంగాణ రైతాంగం వారికి బుద్ధి చెప్పాలి

**-ఉమా మహేశ్వర్‌రెడ్డి రైతు పామాపురం**





## వ్యవసాయం మానేయాలి



వ్యవసాయానికి కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ ఇస్తామంటున్నారు. ఇదే జరిగితే రైతులం వ్యవసాయం మానుకోవాలి. దేశానికి అన్నం పెట్టే రైతుపై కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఇంత కక్ష. కాంగ్రెస్ హయాంలో రైతుల జీవితాలు ఎలా ఉండేనో అందరికీ తెలుసు. చిన్న సన్నకారు రైతులు వ్యవసాయం చేయాలంటే పెట్టుబడులకు డబ్బులు లేక, పండిన పంటకు గిట్టుబాటు ధర రాక, చేసిన అప్పులు తీర్చలేక ఆత్మాభిమానం చంపుకొని బతకలేక ఎందరో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఎవరూ మర్చిపోలేదు. 60ఏండ్లు అధికారం ఇస్తే రైతులను అప్పుల పాలు చేసినోళ్లు మళ్లీ వచ్చి రైతులకు మంచి చేస్తామంటే తెలంగాణ రైతులు వారిని నమ్మే పరిస్థితిలో లేరు. కేసీఆర్ వచ్చిన తరువాత మళ్లీ రైతు అనేవాడు తలెత్తుకొని సమాజంలో గౌరవంగా బతుకుతున్నాడు. పెట్టుబడి సాయం కింద డబ్బులు ఇస్తూ, సమృద్ధిగా ఎరువులు అందిస్తూ పండిన పంటను కల్లాల వద్దే కొనుగోలు చేస్తూ రైతుకు ఇబ్బందులు కలగకుండా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కాదని రైతులను కారుచీకట్లలోకి నెట్టిన కాంగ్రెస్ నాయకులకు ఎలా ఓటేస్తాం.

**-మూలమల్ల వేమారెడ్డి, రైతు, మదనాపురం**

## మూడు గంటల కరెంట్‌తో జీవనం ఎలా ..



వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలు , 10 హెచ్‌పీ మోటార్లతో సాగునీరు పారబెట్టి పంటలు పండించాలని కాంగ్రెస్ నాయకులకు సామాన్య ప్రజల జీవన విధానంపై అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న ఉచిత కరెంట్‌ను వాడుతూ ఏసీ గదుల్లో కూర్చొని కేవలం రాష్ట్ర ఆదాయంపై లెక్కలు వేసుకుని, కేసీఆర్ ఇచ్చిన రైతుబంధును తీసుకొని అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. నేడు ఎంతో మంది నాలాగా పౌల్ట్రీ ఫాంలు, లేదా ఇతర పరిశ్రమలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వారందరికీ 24 గంటలు కరెంట్ అందించడంతో ఎంతో హాయిగా జీవనం సాగిస్తున్నారు. కాంగ్రెస్ నాయకులను మా తరం వారు నమ్మి ఆ రోజుల్లో సరైన అవగాహన లేక అధికారం ఇచ్చారు. అప్పుడు వారు ఆడిందే ఆట, పాడిందే పాట మారింది. తరం మారడంతో అవగాహన కలిగిన ఓటర్లు దేశంలో కాంగ్రెస్ ఉండకూడదని వీళ్ల పాలన ఉంటే సామాన్య ప్రజల జీవనం కష్టంగా మారుతుందని భావించి ఓటుతో బుద్ధి చెప్పారు. ఇప్పుడు మళ్లీ మూడు గంటల కరెంట్‌తో వ్యవసాయం చేయాలంటున్నారు. ఈ సారి కూడా ప్రజలు వీళ్లను నమ్మరు కేవలం అధికారం కోసమే ఇష్టమొచ్చిన హామీలను ఇస్తున్నారు.

**-ఆనంద్‌రెడ్డి, రైతు, పాంరెడ్డిపల్లి, అమరచింత మండలం**

## 10 హెచ్‌పీ మోటర్లు ఎప్పుడైనా పెట్టింద్రా..



వ్యవసాయానికి ఇప్పటివరకు ఎక్కడైనా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టింద్రా.. సాధారణంగా వ్యవ సాయానికి 3, 5 హెచ్‌పీ మోటార్లను వాడుతారు కాంగ్రెస్ వాళ్లు 10 హెచ్‌పీ వాడాలని చెబుతు న్నారు. ఈ పెద్ద మోటర్ కొనాలంటే మోటారు ,పంపు సెట్లు, పైపులు, వైర్లు స్టార్టర్లు కలిపి దాదాపు లక్ష రూపాయల భారం రైతులపై పడుతుంది. పెద్ద మోటర్లతో రైతులకు అదనపు భారం పడు తుంది. వీటన్నిటికంటే కాంగ్రెస్ అవకాశం లేకుంటేనే రైతులకు మేలు జరుగుతుంది. 24గంటల కరెంట్‌తో రైతులు బాగున్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కరెంట్ కోసం రైతులు పొలాల వద్ద పడిగాపులు కాసేవారు. ఈ సమయాల్లో కరెంట్ షాక్, పాములు కాటుకుల గుర్రై చనిపోయిన వారు ఎంతో మంది ఉన్నారు. నేను పొలానికి 3 హెచ్‌పీ మోటరుతో నీళ్లు పారించుకుంటున్నాను. పగలే పొలానికి నీళ్లు పెట్టుకుని రాత్రి సంతోషంగా ఇంటి వద్ద ఉంటున్నాను. కానీ కాంగ్రెస్ నాయకులు మూడు గంటలే కరెంట్ ఇస్తా, 10 హెచ్‌పీ మోటర్లు పెడితే సరి పోతుంద నడం వారి అవివేకానికి నిదర్శనం. రైతులకు కేసీఆర్ ఇచ్చే 24 గంటల గంటలు కరెంట్ మాత్రమే కావాలి

**-సుంకన్న రైతు, వెల్టూరు, చిన్నంబావి మండలం**

# 'చేతి'తో చేటు

- 3 గంటల కరెంట్‌పై రైతుల్లో 'టెన్'షన్
- కాంగ్రెస్ నేత వ్యాఖ్యలపై కర్షకులు ఆగ్రహం
- ఓటుతో తగిన బుద్ధి చెబతామని హెచ్చరిక

## మూడు గంటలంటే.. నిండా మునుగుడే..

యా దేశంల లేనట్ల సీఎం కేసీఆర్ సారు ఎవుసానికి 24గంటల కరెంట్‌ను ఫ్రీగా ఇస్తుండు. రైతులు మంచిగుండాలె.. పంటలు బాగా పండాలె అని ఎన్నెన్నో చెప్పిండు, చేసిండు. రైతులు మంచిగా ఉంటే ఓర్వలేకనే కాంగ్రెసోళ్లు ఇష్టమొచ్చినట్ల మాట్లాడి కిరికిరిలు పెడుతుంద్రు. లేకపోతే మూడు గంటల కరెంట్ ఏ మూలకు సరిపోతది. మూడు గంటల కరెంటే సరిపోతదని ఎందుకంటారు. ఎవుసం తెలిసినోళ్లు ఎవరూ ఇట్లా అనరు. అదీకాకుండా 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకుంటే మూడు గంటల కరెంట్ మస్త్ అయితదని అన్నింకె సిగ్గుండాలె. ఎప్పుడన్నా పొలంలోకి దిగి సేద్యం చేసినోళ్లైతే ఇట్లా ఎవరూ మాట్లాడరు. ఆడకాడికి తెలిసినోళ్లే ఇలా అడ్డం దెడ్డం అరుస్తారు. తెలంగాణ వచ్చినంకనే ఎవుసం మంచిగ అయితుంది. కరెంట్, నీళ్లు, రైతుబంధు ఇట్లా అన్నింటికి అన్ని ఇస్తున్నాడు కేసీఆర్ సారు. సంతోషంగా ఉన్న రైతులను ఆగం చేసేందుకే కాంగ్రెసోళ్లు కుట్రలు చేస్తున్నారు. వాళ్ల మాటలు వింటే గతంలో లాగా భూములు బీడుపెట్టి బొంబాయికి పోయి బతకాల్సిందే. అయినా వాళ్ల మాటలు నమ్మి ఓట్లేస్తే నడిఏట్ల నిండా మునిగిపోతాం. 3 గంటల కరెంట్‌తో పారిన కాల్వ మళ్లీ పారుతదే కానీ మడికి మాత్రం నీళ్లు పారవు. రైతులందరూ 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని ఒక్కటే సారి మోటర్లు ఆన్‌చేస్తే ట్రాన్స్‌ఫార్మర్లు లోడ్ ఎక్కువై కాలిపోవా.. మా కష్టమంతా మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరుకే సరిపోతుంది. ఆ మోటర్లు పెట్టుకుంటే స్టాటర్లు, పైపులైన్లు కూడా పనికిరావు. దాండ్లను కూడా మార్చుకోవాలి. ట్రాన్స్‌ఫార్మర్ల కేపాసిటీని కూడా పెంచాల్సి ఉంటది. దానికి మల్ల కరెంటోళ్లు పీర్సుక తింటారు. అన్నివేలు కట్టండి, ఇన్ని వేలు కట్టండి అంటూ రైతులను దోచుకతింటారు. ఎం చెప్పినా కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే కరెంట్ కష్టాలు మొదలై ఎవుసం ఎనకటిలెక్క అయితది. రైతులు ఎవరి ద్వారా లాభం జరుగుతదో ఆలోచించి ఓటెయ్యాలె. నేనైతే తప్పకుండా కారుగుర్తుకే ఏస్తా..

**- మల్లేశ్‌యాదవ్, ఆరెపల్లి, ఆత్మకూరు**



## రైతులను అధోగతి చేసేందుకే కాంగ్రెస్ కుట్ర

కౌలు రైతు, భూ యజమానికి ఇద్దరికీ రైతుబంధు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇప్పుడు మాట మారుస్తున్నది. రైతులను అధోగతి చేయడానికే కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నది. పూటకోక మాట మాట్లాడుతూ కాలం గడిపేస్తున్నది. రేవంత్‌రెడ్డి ఎప్పుడు మాట మీద నిలబడే వ్యక్తి కాదు. రైతుల కష్టాలు, బాధలు అతడికి తెలియదు. రైతులను కూలీలుగా మార్చేందుకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేందుకు కుట్ర పన్నుతున్నది. గ్రామాల్లో రైతుల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ ఆడుతున్న మరో నాటకం. రెండు నాలుకల ధోరణిగా వ్యవహరిస్తున్నది. వారి మాయమాటలకు కర్షకులు మోసపోవద్దు. సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాడు. అలాంటి వారికే రైతులు అండగా ఉండాలి. దీని వల్ల భూముల ధరలు పడిపోతాయి. నిరంతరం 24గంటల విద్యుత్ ఇస్తుండేది కేసీఆరే. 3గంటల విద్యుత్ ఇవ్వడం వ ల్ల రైతులను అప్పుల పాలు చేయడమే. దీంతో ఆత్మహత్యలు పెరుగుతాయి. గతంలో మాదిరిగా భూములు అమ్ము కొని పట్నానికి వలసలు వెళ్లి కూలీలుగా మిగులుతారు. కర్షకుల పిల్లలు బానిసలుగా బతుకు తారు. ఇలాంటి కాంగ్రెస్ మనకు అవసరం లేదు.



**- గిన్నె కొండారెడ్డి, రైతు, మిరాసిపల్లి, కొత్తకోట మండలం**

## మళ్లీ కరెంట్ బాధలు భరించలేం



గత పాలకుల నిర్ల క్ష్యం వల్ల కరెంట్‌తో బాధలు పడ్డాం. కరెంట్ కోతలతో వేసిన పంట లు సాగునీరు అందక కోత కొచ్చె సయమం లో ఎండిపోవడం చూసిన రైతు గుండె పగిలి ఏడ్చిన ఘటనలు మళ్లీ రావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలి. రైతు లం బాగుండాలి అంటే కేసీఆర్ ఓటు వేసి గెలిపించాలి. గతంలో పెట్టుబడి లేక, దిగుబడి రాక రైతులు గోస పడ్డారు. కరెంట్ కోసం అన్నదాతలు రోడ్లపై నిరసనలు చేశారు. గతంలో బావుల్లో నీరు లేక ఎకరం, రెండెకరాలు పారుడే కష్టంగా ఉండేది. కేసీఆర్ పుణ్యమని 24 గంటల ఉచితంగా కరెంట్ ఇస్తుంటే, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇష్టం వచ్చినట్లు అనుచిత వ్యాక్యాలు చేయడం తెలంగాణ రైతాంగం పూర్తిగా వ్యతిరేకిస్తుంది. మూడు గంటల కరెంట్ ఇస్తే పంటలు ఎండుడు ఖాయం, రైతులు చావడం ఖాయం. మనం చావడం ఎందుకు కేసీఆర్ ఓటు వేసి కాంగ్రెస్‌ను ఎన్నికల్లో మట్టి కరుపిద్దాం. కాంగ్రెసోళ్లు మళ్ళీ రైతులను మోసం చేయాడానికి గ్రామాలకు ఓట్ల కోసం వస్తున్నారు. కాంగ్రెస్‌ను ఇంకా నమ్మేది లేదు ఓటుసేది లేదు. రైతులను రాజును చేయాలనే కేసీఆర్ సార్‌కే మా ఓటు. సారు, కారు, సర్కారు అనే నినదాంతో ముందకుసాగుతాం.. కేసీఆర్‌ను గెలిపించుకుంటాం.

**-శాంత, సర్పంచ్, మల్కిమియన్‌పల్లి,ఖిల్లాఘణపురం మండలం**

## 10హెచ్‌పీ మోటర్లతో సేద్యం అసాధ్యం



10 హెచ్‌పీ మోటర్లతో రైతులు సేద్యం చేయ్యడం అసాధ్యం. 10హెచ్‌పీ మోటర్ల వినియోగం రైతులకు ఇబ్బందులు తప్పా లాభాలు ఏమి ఉండవు. అధిక లోడ్‌తో మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. ఈ మోటర్లను అధిక ధరలతో కొనాల్సి వస్తుంది. బోరు బావుల్లో నీరు తక్కువగా ఉంటే ఈ మోటర్లు వాడకూడదు. నీటిని కొద్ది సమయంలోనే తోడిపోయడంతో నీరు అంతా ఇంకిపోయి మోటర్లు కాలిపోయే పరిస్థితి ఉంటుంది. మోటర్లు కా లిపోవడం వల్ల పంటలు ఎండిపోతాయి. ఒక 10హెచ్‌పీ మోటరుకు వాడే విద్యుత్ 5 హెచ్‌పీ మోటర్లు రెండింటికి సరిపోతుంది. 5 హెచ్‌పీ మోటర్లు వాడడంతో బోరుబావులో నీరు సరిపడా ఉండడంతోపాటు విద్యుత్ సమస్యలు, మోటర్లు కాలిపోయే పరిస్థితి ఉండదు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెప్పినట్లు 10హెచ్‌పీ మోటర్లు వాడితే సరిపోతుందడనం ఆయకు వ్యవసాయం మీద అవగాహన లేమి తనమే. రానున్న ఎన్నికల్లో రైతుకు మేలు చేసే నాయకుడు సీఎం కేసీఆర్ సార్‌ను గెలిపించుకుంటాం.

**-వెంకట్‌రెడ్డి, రైతు, అల్వాల, పెద్దమందడి మండలం**

## మళ్లీ కరెంట్ కోతలు



24 గంటల కరెంట్‌కు బదులు మూడు గంటల కరెంటు చాలు అని కాంగ్రెస్ నాయకులు అనడం చాలా విడ్డూరంగా ఉంది. ఒకప్పుడు కరెంట్ కోసం కండ్లు కాయలు కాసే విధంగా ఎదురు చూసే వాళ్లం. కరెంట్ పోతే కాదు..కరెంట్ వస్తే వార్త అయిపోతుం డే. పగలు, రాత్రి తేడా లేకుండా కోతలు విధించే వారు. రైతులు ఎన్నో కష్టాలు పడేవారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కరెంట్ కష్టాలు పూర్తిగా తొలగిపోయాయి. రోజంతా కరెంట్‌తో ఎన్నో సమస్యలు తీరినయి. కరెంట్ కోతల విషయమే మరిచిపోతుంటే ఇప్పుడు పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాత్రం వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ మాత్రమే చాలు అనడం దారుణం. ఇలా అయితే మళ్లీ పాత రోజులే వస్తాయి. రేయింబవళ్లు రైతులు కరెంట్ కోసం ఎదురు చూసి కష్టాలు పడాల్సిందే. మూడు గంటల కరెంట్‌తో పది హెచ్‌పీ మోటార్లు పెట్టుకుంటే సరిపోతుందని ఆయన అంటున్నాడు. కానీ ఇది సాధ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ విధానాలే ఇలా ఉంటాయి. ఆ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ ప్రజలకు కష్టాలు తప్పవు.

**-సదుర్ల బాలరాజు, రైతు, పెబ్బేరు**